విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శనివారం 29 జూన్ 2024 | పేజీలు : 4 వెల : రూ.2


# చదువురాని అవివేకులు పాలకులైతే?

- ఏళ్లకేళ్లు గడిచినా అనధికార, అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది !
- పేర్లు మార్చే రోగం ప్రభుత్వాలకు ఎందుకు పట్టిందో..
- పుస్తకాల గది నుండి వచ్చేవారే ఈ సమాజానికి అవసరం
- పూజ గది నుండి వచ్చేవారు అవసరం లేదు

**డెస్క్ మన వార్త :** 2015లో ఎన్‌డిటివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో స్వయంగా లాల్ కృష్ణ అద్వానీ ఇలా చెప్పారు. 'నలభై ఏళ్ళ క్రితం ఇందిరా గాంధీ పరిపాలనలో విధించిన ఎమర్జెన్సీ వదిలేయండి. అది కేవలం కొన్ని నెలలు మాత్రమే ఇప్పుడు మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం ఎమర్జెన్సీలోనే ఉంది. ఏళ్లకేళు గడిచినా అనధికార, అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది"! భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మీద అక్కసుతో నెహ్రూ జన్మస్థలమైన అలహాబాద్ పేరు మార్చి ప్రయాగ్‌రాజ్ అన్నారు. ఢిల్లీలోని నెహ్రూ మ్యూజియం పేరు మార్చి పి.ఎం మ్యూజికం అన్నారు. అందులో ఉన్నవన్నీ నెహ్రూ వస్తువులే. ఇతర ప్రధానుల జ్ఞాపక చిహ్నాలేవీ లేవు. ఈ పేరు మార్చే రోగం ఈ ప్రభుత్వానికి ఎందుకు పట్టిందో తెలియదు. వీరు పెట్టిన పేర్లు చిరకాలం ఉంటాయా? పుస్తకాల గది నుండి వచ్చేవారే ఈ సమాజానికి అవసరం. పూజ గది నుండి వచ్చేవారు బహుశా.. పునర్జన్మలకు మాత్రమే అవసరమేమో ఆర్డర్ జాన్, అమెరికన్ సైకియాట్రిస్ట్. పుస్తకాల గురించి, పుస్తకాలు చదవడంలోని ఆనందం గురించి భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ ఇలా రాసుకున్నారు పుస్తక ప్రేమికులకు, అధ్యయన శీలురకు ఆయన మాటలు తప్పకుండా స్ఫూర్తినిస్తాయి 'నేను చదివిన పుస్తకంలోని తత్వాన్ని బయటకు తీస్తాను. అవసరం లేని భాగాన్ని వదిలేస్తాను. 'జ్ఞానం అనేది శక్తి.




# కవితకు మరో ఎదురుదెబ్బ



- జ్యుడీషియల్ కస్టడీ జూలై 5 వరకు పొడిగింపు
- ఎమ్మెల్సీ కవితతో మాజీ మంత్రి హరీష్ రావు భేటీ

న్యూఢిల్లీ **మన వార్త** : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయి తిహాడ్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సీబీఐ కేసులో ఆమెకు విధించిన జ్యుడీషియల్ కస్టడీని జూలై 5 వరకు పొడిగిస్తూ న్యాయస్థానం శుక్రవారం జూన్ 21వ తేదీ ఆదేశాలిచ్చింది. ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవితను మార్చి 15న అరెస్టు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మార్చి 16న ఆమెను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టింది. 10 రోజుల ఈడీ కస్టడీ తర్వాత కవితను తిహాడ్ జైలుకు తరలించారు. అప్పటి నుంచి జైలులోనే ఉన్న కవితను సీబీఐ ఏప్రిల్ 11న అరెస్టు చేసింది. ఈడీ కేసులో జ్యుడీషియల్ కస్టడీ జూలై 3 వరకు ఉంది. అయితే, సీబీఐ కేసులో జ్యుడీషియల్ కస్టడీ శుక్రవారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో జైలు అధికారులు కవితను వర్చువల్ విధానంలో రౌస్ అవెన్యూ కోర్టు ముందు హాజరుపరిచారు. కాగా, కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. కాగా తిహాడ్ జైల్లో ఉన్న కవితతో శుక్రవారం ఉదయం హరీష్ రావు భేటీ అయ్యారు. ములాఖాత్ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండమని ఆయన కవితను సూచించారు.

# రిజర్వులో హైకోర్టు తీర్పు

- టెన్షన్ పడుతున్న బీఆర్ఎస్ బాస్



హైదరాబాద్ **మన వార్త** : విద్యుత్తు కొనుగోళ్ల విచారణపై జస్టిస్ నరసింహారెడ్డి కమీషన్‌ను రద్దు చేయాలని కెసిఆర్ హైకోర్టులో వేసిన పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు తీర్పును రిజర్వులో పెట్టింది. ఇప్పటికే కేసీఆర్ తరపు అడ్వకేట్ వాదనలు వినిపించగా నేడు ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. విద్యుత్ కొనుగోళ్ళ విచారణపై కేసీఆర్ పిటీషన్ పై వాదనలు విద్యుత్తు కొనుగోళ్లపై ఎంక్వయిరీ చేయించుకోమని నేరుగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారని, ఎంక్వయిరీ చేయమని వారు అడిగినప్పుడు కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, అలాంటప్పుడు ఈ కమీషన్ ఏకపక్ష కమీషన్ ఎలా అవుతుందో చెప్పాలని ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ ప్రశ్నించారు. జస్టిస్ నరసింహారెడ్డి పెట్టిన ప్రెస్ మీట్ లో ఎక్కడా కంక్లూజన్ వచ్చినట్టు మాట్లాడలేదని, అంతేకాదు ప్రెస్ మీట్ వీడియోలో కూడా ఎక్కడ ఏకపక్షంగా మాట్లాడలేదన్నారు. విద్యుత్ కొనుగోళ్ళ విచారణ ఓపెన్ గానే నిబంధనల ప్రకారమే రెండుసార్లు నోటీసులు ఇచ్చామని, విద్యుత్తు కొనుగోలు వ్యవహారంపై పబ్లిక్ నోటీసు సైతం జారీ చేశామని, ఈ వ్యవహారంలో విచారణ మొత్తం ఓపెన్ గానే జరుగుతుందని, ఇప్పటివరకు 15 మంది నుండి వివరాలు సేకరించామని కోర్టుకు తెలిపారు. ఈ 15 మందిలో మాజీ సీఎండి ప్రభాకర్ రావు తో పాటు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కూడా ఉన్నారన్నారు. నిబంధనల ప్రకారమే విచారణ నిబంధనల ప్రకారమే నోటీసులు జారీ చేసి విచారణ జరుపుతున్నామని వారు కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. తీర్పు రిజర్వ్ చేసిన కోర్టు జూన్ 30వ ఎంక్వైరీ కమీషన్ గడువు ముగుస్తుందని, ఈలోగా కమీషన్ ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని కాబట్టి కమీషన్ విచారణ పై స్టే ఇవ్వాలని కెసిఆర్ తరపు న్యాయవాది కోరారు. దీంతో నేడు ఈ పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు తీర్పును రిజర్వులో పెట్టింది. జులై 1వ తేదీ లోపు నీ తీర్పును వెల్లడిస్తామని పేర్కొంది.

# 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ




- జులై 2వ తేదీ నుంచి జులై 11వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణలో 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసింది. డీపీహెచ్ అండ్ ఎఫ్‌డబ్ల్యూ/ డీఎంఈ విభాగంలో 431 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో మల్టీ జోన్-1లో 270, మల్టీజోన్-2లో 161 పోస్టులు ఉన్నాయి. ఐపీఎం విభాగంలో 4 పోస్టులు ఉండగా, మల్టీజోన్-1లో 1, మల్టీజోన్-2లో 3 పోస్టులు ఉన్నాయి. జులై 2వ తేదీ నుంచి జులై 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. డీపీహెచ్ అండ్ ఎఫ్‌డబ్ల్యూ /డీఎంఈ విభాగంలోని పోస్టులకు ఎంబీబీఎస్ తప్పక చదివి ఉండాలి. ఐపీఎం విభాగంలోని పోస్టులకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో కచ్చితంగా రిజిస్ట్రేషన్ చేసుకోని ఉండాలి. వీరే సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు అర్హులు. అర్హులైన అభ్యర్థులు రూ. 500 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది. ఇక ప్రాసెసింగ్ ఫీజు కింద రూ. 120 చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసే సమయంలో ఆధార్ కార్డు, టెన్త్ మెమో(పుట్టిన తేదీ ధృవీకరణ కోసం), ఎంబీబీఎస్ కన్సాలిడేటేడ్ మార్క్స్ మెమో, ఎంబీబీఎస్ సర్టిఫికెట్, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్స్, 1 నుంచి 7వ తరగతి వరకు బోనఫైడ్ సర్టిఫికెట్స్, కుల ధృవీకరణ పత్రం, నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్, ఆదాయ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉంచుకోవాలి.


# తెలంగాణలో పర్యటించనున్న పవన్ కల్యాణ



హైదరాబాద్ **మన వార్త** : ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలంగాణలో పర్యటించనున్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో పర్యటించబోతోండటం ఇదే తొలిసారి. ఆయన పర్యటన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. తెలంగాణలో వై సెక్యూరిటీ భద్రతను పవన్ కల్యాణ్‌కు కల్పించారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ వారాహి అమ్మవారి దీక్షలో ఉన్న విషయం తెలిసిందే. ఆయన మాల ధారణ చేశారు. 11 రోజులపాటు నిష్ఠగా ఈ దీక్ష చేయనున్నారు. ఈ సమయంలో ఆహారంగా పాలు, పండ్లు, ద్రవ పదార్థాలను మాత్రమే తీసుకుంటారు. గత ఏడాది కూడా ఆయన ఇదే దీక్ష చేశారు. ఈ నెల 29వ తేదీన జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆలయానికి వెళ్లనున్నారు పవన్ కల్యాణ్. తమ ఇంటిదైవం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. మొక్కులు చెల్లించనున్నారు. గత ఏడాది ఇదే ఆలయాన్ని సందర్శించారాయన. వారాహి వాహనానికి పూజలు చేయించారు అప్పట్లో. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి హోదాలో కొండగట్టు అంజన్నను దర్శించుకోనున్నారు. ఉదయం 7 గంటలకు మాదాపూర్‌లోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో కొండగట్టుకు బయలుదేరుతారు పవన్ కల్యాణ్. 11 గంటలకు కొండగట్టు ఆలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఆలయంలో గడుపుతారు. స్వామివారికి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అనంతరం రోడ్డు మార్గంలోనే కొండగట్టు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు ఇంటికి చేరుకుంటారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


# టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ.. ఫలితాలు విడుదల



హైదరాబాద్ : తెలంగాణ పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విడుదలయ్యాయి. సప్లిమెంటరీ ఫలితాల్లో 73.03 శాతం ఉత్తీర్ణత నమోదైంది. జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించిన పరీక్షలకు 51,272 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, 46,731 మంది హాజరయ్యారు. వీరిలో 34,126 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురు 71.01 శాతం ఉత్తీర్ణత నమోదు చేయగా, బాలికలు 76.37 శాతం ఉత్తీర్ణత సాధించి తమ సత్తా చాటారు. బాలుర కంటే బాలికలు 5.36 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదు చేశారు. నిర్మల్ జిల్లా 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. వికారాబాద్ జిల్లా 42.14 శాతం ఉత్తీర్ణత నమోదు చేసి చివరి స్థానంలో నిలిచింది. రీకౌంటింగ్ చేయించాలనుకునే విద్యార్థులు ఒక్కో సబ్జెక్ట్‌కు రూ. 500 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. రీకౌంటింగ్ కోసం జులై 8వ తేదీ లోపు ఎస్బీఐ బ్యాంక్ ద్వారా చలాన్ చెల్లించాలి. ఆ చలాన్‌తో పాటు దరఖాస్తును ఎస్సెస్సీ బోర్డులో సమర్పించాలి. డిమాండ్ డ్రాఫ్ట్‌లు అంగీకరించబడవు అని అధికారులు స్పష్టం చేశారు.

# ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు..

**వేములవాడ జూన్ 28 ( మన వార్తా ప్రతినిధి )**



పదోన్నతి కోసం 10 ఏళ్ల పాటు ఎదురు చూసి విసిగిపోయిన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని చెప్పడానికి ఈ పదోన్నతులే నిదర్శనం అన్నారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలతో కోటలు కట్టింది తప్ప ఏ ఒక్కరికి న్యాయం చేయలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి ప్రభుత్వ రంగ విద్యపై ఉన్న మమకారాన్ని చూపిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరినీ ప్రభుత్వ పాఠశాలలో చదివించాలనే సదుద్దేశంతో నడుస్తున్న బడిబాట కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతున్న తరుణంలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించడం హర్షణీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్య బోధన చేసి ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు.

# నడిరోడ్డుపై కోతులు మకాం




**చందుర్తి మండల్, జూన్28(మన వార్త ప్రతినిధి ముఖేష్):**
అటవీ ప్రాంతాన్ని వదిలి గ్రామా ల్లోకి వచ్చిన కోతులు నడిరోడ్డుపై మకాం వేస్తుండగా వచ్చే పోయే ప్రయాణికులు, ప్రజలు భయంభ్రాంతానికి గురవుతున్నారు. వచ్చిపోయే ప్రజలను, వాహన చోదకులకు కోతుల చేష్టంతో ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. చందుర్తి మండలం జోగాపూర్ శ్రీ ఎల్లమ్మ దేవాలయ సమీపంలోని చెట్లపై స్వేద తీర్చి కోతులు నడిరోడ్డుపై మకాం వేస్తుండగా ప్రయాణికులు భయానికి గురవుతున్నారు. అలాగే మండలంలోని మరి గడ్డ, మల్యాల గ్రామాల్లో ప్రధాన రహదారిపై కోతులు మకాం వేస్తుండగా ప్రజలు, ప్రయాణికులు భయానికి గురవుతున్నారు. కోతుల చేష్టంతో పలుమార్లు ప్రమా దాల గురై గాయాల పాలయ్యారు. కోతుల బెడద నివా రణ చర్యలు చేపట్టాలని ప్రజలందరు కోరుతున్నారు.మండల కేంద్రంలోని మర్రిగడ్డ గ్రామస్తులు రోడ్డుపై నూకలు పొస్తు కోతులను తరమగా అదేవిధంగా జోగాపూర్ గ్రామస్తులు కూడా కోతులను తరిమితె గ్రామాలకు వెళ్లలేక జోగాపూర్-మర్రిగడ్డ మధ్య ఉన్న ఎల్లమ్మ గుడి వద్ద రోడ్డుపై మకాం వేశాయి

# అక్రమ లేఅవుట్లను తొలగించాలని తాసిల్దార్ కు వినతి..




**వేములవాడ, జూన్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు):**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ, చింతల్ టానా గ్రామంలో అక్రమ లే అవుట్ లను తొలగించాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన చింతల్ టాన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు.

# అధ్వానంగా మారిన రోడ్డు



**చందుర్తి మండల్, జూన్ 28 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**చందుర్తి మండలం మల్యాల గ్రామ శివారులో ఎంగల్ చెరువు నుండి ఎల్లమ్మ దేవాలయం వరకు వెళ్లే మట్టి రోడ్డు అధ్వానంగా మారింది ఈ రోడ్డును గ్రామ పంచాయతి అధికారులు పట్టించుకోవడం లేదు వర్షాకాలం వస్తే చాలు మల్యాల నుండి చందుర్తి వైపు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని ఎంగల్ చెరువు క నుండి ఎల్లమ్మ గుడి వరకు సీసీ రోడ్డు లేదా రోడ్డును మరమ్మత్తులు చేయించాలని ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు

# ఘనంగా పీవీ నరసింహారావు జయంతి



**గంభీరావుపేట,జూన్ 28 (మన వార్త ప్రతినిధి):**సరళీకృత ఆర్థిక విధానాలతో ఆధునిక భారతదేశానికి బాటలు విస్తరించిన అపర మేధావిగా, భారతీయ భవ్యకీర్తిని పెంచిన తెలంగాణ తేజోమూర్తిగా మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ది చరిత్రలో ప్రత్యేకమైన స్థానమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రంలో వివిధ శాఖల మంత్రిగా, ప్రధానమంత్రిగా పీవీగారు చేసిన సేవలు మరువరానివని పేర్కొన్నారు.స్థితప్రజ్ఞుడు, బహుభాషాకోవిదుడు పీవీ గారి జయంతి సందర్భంగా టౌన్ ప్రెసిడెంట్ పాపా గారి రాజ బంగ్లా రాజు గౌడ్, ఓరుగంటి నరసింహులు, వేషాల వెంకటి, ప్రభాకర్, జంగం రాజు, గౌరీ శంకర, స్వామి, దేశెట్టి రాజశేఖర్ కాంగ్రెస్ కార్యకర్తలు. చిత్రపటానికి కేక్ కట్ చేసి ఆయన వ్యక్తిత్వాన్ని చాటి చెప్పారు

# రైస్ మిల్లు యజమాని పై కేసు నమోదు..

**జమ్మికుంట, జూన్ 28( మన వార్త ప్రతినిధి ):**ప్రభుత్వానికి అప్పగించవలసి బియ్యాన్ని పక్కదారి పట్టించాలని సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్ యజమానిపై ఫిర్యాదు చేసినట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం మహాశక్తి ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని అయినా కరీంనగర్ కు చెందిన బండారి శారద, మారుతి లకు సివిల్ సప్లై అధికారులు తమకు అప్పగించిన వరి ధాన్యాన్ని 1,96,620.14 క్వింటాళ్ల వడ్లను మిల్లింగ్ చేయమని అప్పగించగా రభి మరియు ఖరీఫ్ సీజన్లకు బియ్యాన్ని మిల్లింగ్ చేయమని వడ్లను అప్పగించగా బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించక అట్టి వడ్లను బియ్యంగా మరాడించి వేరే వైపు మళ్ళించి ఎక్కువ ధరకు అమ్ముకొని ప్రభుత్వానికి నష్టం చేశారని సుమారు 62,20,64,821 రూపాయల నష్టం కలిగించినారని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ రజనీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రైస్ మిల్లు యజమాని పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## పీవీ.నరసింహారావు జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు...



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 28 (మన వార్త ప్రతినిధి:అంతోని)** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీఎల్.యాదగిరి మాట్లాడుతూ. పాములపర్తి వేంకట నరసింహ రావు ఒక న్యాయవాది,భారత దేశానికి 9వ ప్రదాన మంత్రిగా 1991 నుండి 1996 దాక పని చేశాడు.ఇతను బహుభాషావేత్త. రచయిత కూడ పీ.యమ్.పదవిని చేపట్టిన మోదటి దక్షణ భారత దేశస్తుడు, ఒకే ఒకతేలుగువాడు.భారత ఆర్దిక వ్యవస్త లో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజం వేసి ,కుంటుతున్న వ్యవస్తను తిరిగి పెట్టా లేక్కించ్రిన ఘనతను సోంతం చేసుకున్న వ్యక్తి.అదే సమ యంలో దేశ లౌకిక విధానమునకు సంబందించిన బాబ్రీ మసీదు కూల్చి వేత కూడ ఆయన ప్రదానమంత్రిగా ఉన్నప్పుడు జరిగింది.1957లో శాస న సభ్యుడిగా రాజకీయ జీవితం పీ.వీ.మంత్రిగా, ముఖ్యమంత్రి గానే కాకుండ కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి పీ.యమ్.పదవిని చేపట్టాడు.కాంగ్రేస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనార్టీ ప్రభుత్వాన్ని పూర్తి కాలం పాటు నడిపించడంఆయన ఘనకార్యం.పీ.వీ. అనేక భాషలల్లో మాట్లాడగలిగే బహుభాషా కోవిదుడు అని అల్వాల్ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయన కు ఘనమైన నివాళులు హర్పిస్తు జోహార్లు తేలిపారు.ఈకార్యక్రమం లో ఆర్.చంద్రశేకర్,షేక్ అఫ్సర్,సి.యల్.యాదగిరి, పాల్గొన్నారు.

# మహిళలు స్వయం శక్తి తో ఎదగాలి..

**-ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**



**మేడ్చల్ జిల్లా జూన్ 28 (మన వార్త ప్రతినిధి:అంతోని)**మేడ్చల్ జిల్లా షామీర్ పేట్ మండలం లాల్ గడి మలక్ పేట్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ. మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని ఎస్సీ కార్పొరేషన్ మరియు ప్రో ఫ్యాషన్. అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షామీర్ పేట మండలంలో లాల్ గడి మలక్ పేట్ గ్రామానికి చెందిన 70 మంది మహిళలకు దాదాపు మూడు నెలల ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లుబాయి. జడ్పిటిసి అనిత. కో ఆప్షన్ సభ్యులు. మాజీ సర్పంచ్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్సీ కార్పొరేషన్ అధికారులు అభయ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు..



**వేములవాడ, జూన్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు)** వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ వద్ద పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య మాట్లాడుతూ పీవీ నరసింహారావు అనేక ఆర్థిక సంస్కరణలు చేశారని భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక వ్యక్తి కుటుంబానికి18 ఎకరాల కంటే ఎక్కువ ఉండకూడదని భూ సంస్కరణలు చేసిన ఘనత పీవీ నరసింహారావు ఉమ్మడి కరీనగర్ నుండి కమారెడ్డి వరకు రైల్వే లైన్, వరద కాలువ పెద్దపెల్లి లొ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించింది అప్పటి స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు ,ఇట్టి కారిక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు..



**వేములవాడ, జూన్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు)**వేములవాడ మండలం నూకలమర్రి గ్రామంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళ భరణం శ్రీనివాస ఆధ్వర్యంలో తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ బహుభాషా కోవిధుడుఅని, భారతదేశ ప్రధానిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలు చేసిన వ్యక్తి అని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేశాడని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొడ్డు రాములు శంకరవ్వ, రూరల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రోండి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు పాలకుర్తి పరశురాములు, గుడిసె శంకర్, కృష్ణ నాయకులు రోమాల ప్రవీణ్ ,సంపత్ ,రణధీర్ బొడ్డు బాబు గంగరాజు, పింగల్ తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పీవీ నరసింహారావు జయంతి వేడుకలు



**చందుర్తి మండల్, జూన్ 28 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పీవీ నరసింహారావు జయంతి వేడుకలు మహా ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయాల గొప్ప మహనీయుడు పీవీ నరసింహారావు అని గుర్తు చేశారు తన జయంతి సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, ఎంపీటీసీ పులి రేణుక సత్యం, సోషల్ మీడియా అసెంబ్లీ కోఆర్డినేటర్ బొజ్జ మల్లేశం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, దారం చంద్రం, మల్యాల శేఖర్, గుంటుక అనిల్, వట్టిమల్ల రవి, సంతపురి బాల్ రెడ్డి, ఆదిత్య రెడ్డి, ఆది మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వేటాడుతున్న వీధి కుక్కలు



**-వీధి కుక్కల దాడిలో ఒక బాలుడు మృతి.**
**-మరొక ఏడు నెలల పసికందుకి తీవ్ర గాయాలు.**

**పటాన్ చెరువు, జూన్ 28(మన వార్త ప్రతినిధి డి.రాము):** పటాన్చెరువు నియోజకవర్గం గ్రామ సింహాలైన కుక్కలు చిన్న పిల్లలపై దాడులు చేస్తూ ప్రాణాలు తీస్తున్నాయి. ఒకే రోజు వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు చిన్నారులపై కుక్కలు దాడి చేయగా ఒక బాలుడు మృతి చెందగా ఒక పసికందు తీవ్ర గాయాల పాలైంది. వివర్లోకి వెళ్తే సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్ లో విశాల్ అనే ఎనిమిదేళ్ల బాలునిపై కుక్కలు దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఇస్నాపూర్ లోని మహీదర వెంచర్ లో బీహార్ కు చెందిన విశాల్ తల్లి దండ్రులు లేబర్ క్యాంపులో ఉంటూ నివాసం ఉంటున్నారు. విశాల్ కాలకృత్యాల కోసం వెళ్లగా ఒక్క సారిగా కుక్కలు దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పటాన్ చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇదిలా ఉంటే ముత్తంగిలో స్వాతి అనే ఏడు నెలల పసికందుపై కుక్క దాడి చేసి తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారిని చికిత్స నిమిత్తం నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిన కృష్ణారెడ్డి పేట



**పటాన్ చెరువు, జూన్ 28(మన వార్త ప్రతినిధి డి.రాము):** కిష్టారెడ్డి పేట గ్రామపంచాయతీలో అడ్డు అదుపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి,అమ్యామ్యాలకు ఎగబడ్డ అధికారుల అలసత్వం వల్లనే ఈ ఆక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని స్థానికుల ఆరోపణ,ఈఓ తో పాటు జిల్లా అధికారులకు సైతం కిష్టారెడ్డి గ్రామపంచాయతీ నుండి భారీ ఎత్తున ముడుపులు ముడుతున్న కారణంగానే సదరు నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదన్నది స్థానికుల వాదన,ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆస్పత్రికి వచ్చిన రోగికి సీ ఆర్ పి ద్వార ప్రాణం కాపాడిన వైద్యులు..



...తినిధి): ఆస్పత్రికి వచ్చిన రోగికి సీ ఆర్ పి ద్వార ... హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది.పర్లపెల్లి గ్రామానికి ...మస్యల కారణంగా పరీక్షలు చేయించుకోవాడానికి ...లోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కి వచ్చి ...ంలో వృద్ధురాలికి గుండె నొప్పి వచ్చింది.అది ... ఆసుపత్రి సిబ్బందికి తెలపగా డాక్టర్ ఆకుల శ్రీనివాస్ వెంటనే స్పందించి వృద్ధురాలికి సీ ఆర్ పి చేశారు. సీ ఆర్ పి చేసిన వెంటనే ఆమె స్పృహలోకి రావడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.వృద్ధురాలి ప్రాణాలు కాపాడిన డాక్టర్ ఆకుల శ్రీనివాస్ కు ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా మాజీ ప్రధాని పివి జయంతి వేడుకలు



**మంచిర్యాల జూన్ 28 (మన వార్త ప్రతినిధి )**దేశ మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు జయంతి వేడుకలు ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతి ప్రజల సంక్షేమానికి పాటుపడిన గొప్ప నాయకుడు పీవీ అని కొనియాడారు. దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన నాయకుడు కూడా ఆయనే అని పేర్కొన్నారు. తనదైన రీతిలో ప్రజా పాలన అందించిన తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఆయనతోపాటు పలువురు ఏం పేరు పాల్గొన్నారు

## అందరూ బాగుండాలి అందులో మనము ఉండాలి



**వేములవాడ జూన్ 28 ( మన వార్త ప్రతినిధి)**గుండె శస్త్రచికిత్స చేయించుకున్న ప్రతాప రామకృష్ణను మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అన్నదాన కార్యక్రమం తర్వాత వెల్లి పరమార్శించి అనంతరం శాలువాతో సత్కరించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.డాక్టర్. రవీందర్ బెజ్జంకి మాట్లాడుతూ అందరూ బాగుండాలి అందులో మనము ఉండాలి అని ప్రతాప రామకృష్ణ నిండు నూరేళు ఆయురారోగ్యా లతో ఉండాలని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ తరపున కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, ప్రతాప నటరాజు, పాత సంతోష్, నంది సాయికుమార్, సగ్గు రాహుల్, పసూల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజి ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు..



**జమ్మికుంట, జూన్ 28( మన వార్త ప్రతినిధి):**మాజి ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకుని జమ్మికుంట గాంధీ చౌరస్తాలో పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పార్టి శ్రేణులు జమ్మికుంట గాంధీ చౌరస్తాలో స్వర్గీయ పీవీ నరసింహారావు చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.దేశానికి పీవీ నరసింహారావు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి, పరుశరామారావు, వంగ రామకృష్ణ, పాతకాల అనిల్ ,దొడ్డ శ్రీకాంత్, దొడ్డ నవీన్ ,సదానందం, మైస సాంబయ్య, యాట్ల అశోక్, రాజకుమార్, రమేష్, సుధాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో కూడుకపోయిన మట్టిని తొలగించేదెప్పుడో...?



**శంకరపట్నం,జూన్ 28(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)** శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో చైతన్యసీడ్స్ సమీపంలో 3ఎల్ ఉప కాలువలో ఇటీవల కురిసిన వర్షాలకు వరద ద్వారా వచ్చిన మట్టి కూడుకపోయింది.మీది నుండి వస్తున్న వరద నీరు బెస్తవాని కుంటలోకి వెళ్లాల్సి ఉంది. అయితే మధ్యలో కాలువ అడ్డు ఉండటంతో ఆ నీరు కాలువలోకి వచ్చి చేరుతుంది. వరద దాటికి కాల్వ పక్కన ఉన్న దారి గండి కొట్టి విపరీతమైన మట్టి కాలువలో వచ్చి చేరింది. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వరద నీరు పోవడానికి కాలువలో నుంచి ప్రత్యేక పైపులు ఏర్పాటు చేసి వరద నీరును కాలువలోకి వెళ్లకుండా బెస్తవాని కుంటలోకి పోయే విధంగా చర్యలు తీసుకోవాలని కాల్వ కింద ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

## క్వింటాల్ పత్తి గరిష్ట ధర రూ 7500..



**జమ్మికుంట, జూన్ 28( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డుకు శుక్రవారం 10 వాహనాలలో 170 క్వింటాల విడి పత్తిని రైతులు విక్రయానికి తీసుకురాగ గరిష్ట ధర రూ 7,500, మోడల్ ధర రూ 7400, కనిష్ట ధర రూ 6,700 పలికింది. కాటన్ పత్తి సంచులలో ముగ్గురు రైతులు రెండు క్వింటాల పత్తిని తీసుకురాగా గరిష్ట ధర రూ 6,800, మోడల్ ధర రూ 6800, కనిష్ట ధర రూ 6800 పలికిందని మార్కెట్ కార్యదర్శి గుగులోతూ రెడ్డి నాయక్ తెలిపారు. శనివారం ఆదివారం రెండు రోజులు మార్కెట్ యార్డ్ బంధు వుంటదని తిరిగి సోమవారం ప్రారంభం అవుతుందని రైతులు గమనించాలని కోరారు.

## మా బడి మాకు కావాలి కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్



**ఇల్లందకుంట జూన్ 28 (మన వార్త ప్రతినిధి దేవేందర్ )** ఇల్లందకుంట మండలంలోని గడ్డివాని పల్లి గ్రామంలోని మా బడి మాకు కావాలి కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత సంవత్సరము గడ్డివాని పల్లె గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల లో ఇద్దరు ఉపాధ్యాయులు ఒక అంగన్వాడి టీచర్ ఒక్కరు ఆయా విధులు నిర్వహించేవారు గత సంవత్సరము ఒక ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లిపోవడం అంగన్వాడి టీచర్ ప్రమోషన్ పైన వేరే ప్రాంతానికి వెళ్లిపోవడం అంగన్వాడీ ఆయా అనారోగ్యంతో మృతి చెందడం వలన పిల్లలను ఒకే ఉపాధ్యాయుడు విద్య బోధించడం ఇబ్బందికరంగా మారడంతో పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలు ఆశ్రయించడం జరిగింది. గ్రామంలో సన్న చిన్న కారు రైతులు మరియు కూలీ పనికి వెళ్లేవారు ఎక్కువ ఉండటం వలన ప్రవేట్ పాఠశాలకు వ్యాన్ ఫీజు కట్టడం వారికి చాలా ఇబ్బందికరంగా మారింది కావున, మా బడికి వెంటనే ఇద్దరు ఉపాధ్యాయులను ఒక అంగన్వాడి టీచర్ను ఆయాను పర్మినెంట్ గా కాకపోయినా కాంటాక్ట్ పద్ధతి పైన నియమించి మా పిల్లల భవిష్యత్తును కాపాడగలరని డీఈఓ కి వినపించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో చింతల ఐలయ్య, సునీల్, సాయిలు, సతీష్, రాజు ,నవీన్ ,ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల స్కాలర్షిప్ లు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ధర్నా




**జహీరాబాద్, జూన్28(మన వార్త ప్రతినిధి):** విద్యార్థుల తాజా స్కాలర్షిప్పు లతో పాటు, పెండింగులో ఉన్న ఫి రియంబర్ మెంట్స్ ను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. శుక్రవారం నాడు జహీరాబాద్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఆర్డీవో కార్యాలయం వరకు (ఏఐఎస్ఎఫ్) అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులు స్కాలర్షిప్పులు వెంటనే విడుదల చేయాలని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కన్వీనర్ దత్తురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 6 వేల కోట్ల పై చిలుకు స్కాలర్షిప్ డబ్బులు మరియు ఫీజు రియంబర్ మెంట్స్ పెండింగులో ఉన్నాయని, పేద విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థుల విధ్య పై నిర్లక్ష్య వహిస్తేం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించి విద్యార్థుల చదువుకు ప్రశాంత వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్, ప్రవీణ్, ఇసాక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అఖిలభారత యాదవ మహాసభ సంఘం భవనం ప్రారంభం..



**జమ్మికుంట,జూన్28( మన వార్త ప్రతినిధి):**అఖిలభారత యాదవ్ మహాసభ సంఘం అధ్యక్షులు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు గిరివేన శంకర్ యాదవ్ మరియు కమిటీ సభ్యులు, గ్రామ యాదవ కులస్తులందరి సమక్షంలో జమ్మికుంట మండలం కొరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన యాదవ సంఘం కార్యాలయ నూతన భవనాన్ని జిల్లా అధ్యక్షులు నాగారపు సత్యనారాయణ యాదవ్ మండల అధ్యక్షులు జిల్లా కార్యవర్గం చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాసబోయిన మల్లేష్ యాదవ్,గీతాంజలి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నబోయిన రవి యాదవ్,గ్రామ మాజీ సర్పంచ్, గ్రామ ఎంపీటీసీ, యాదవ కులపెద్దలు, యాదవ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వేములవాడ నుండి కొమురవెల్లి కి బస్సు సౌకర్యం కల్పించాలి



**వేములవాడ, జూన్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు):**కొమురవెల్లి, యాదగిరిగుట్ట స్వర్ణగిరి దేవాలయం కలుపుకొని వేములవాడ నుండి బస్సు నడపడం గురించి వేములవాడ డిపో మేనేజర్ సి హెచ్ మురళి కృష్ణ కు శుక్రవారం సిద్దిపేట జిల్లా జర్నలిస్ట్ సంఘం ఉపాధ్యక్షులు తిప్పవరం కనకయ్య దాసరి కనకయ్య మాజీ సర్పంచ్ కొమురవెల్లి అక్కనపెల్లి అశ్విందర్ రెడ్డి పాకనాటి కొండల్ , కొమరవెల్లి గ్రామస్తులు యాదగిరిగుట్ట స్వర్ణగిరి దేవాలయలకు భక్తులు మరియు ప్రజలు వస్తూ .పోతూ ఉంటారు.కావున భక్తుల ప్రజల సౌకర్యార్థం వేములవాడ డిపో నుండి కొమురవెల్లి, రామ్ సాగర్, యాదగిరిగుట్ట, భువనగిరి,స్వర్ణ గిరి, దేవాలయం వరకు నడపవాల్సిందిగా వినతి పత్రం సమర్పించడం జరిగినది.ఇట్టి గ్రామల ప్రజలు స్కూల్ పిల్లలు వ్యాపారస్తులు ప్రజలు, భక్తులు,మరియు బస్సు లేక దేవాలయాలకు పోవుటకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందుకుగాను నూతన బస్సు ప్రారంభించాల్సిందిగా వేములవాడ డిపో మేనేజర్ మురళికృష్ణకు వినతి పత్రం సమర్పించడం జరిగింది.అందుకు మేనేజర్ స్పందించి అధికారులతో రూట్ సర్వే చేయించి తొందరలో బస్సును ప్రారంభిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## జడ్పీ చెర్మెన్ కనుమల్ల విజయ-గణపతి పెళ్లిరోజు సందర్భంగా పండ్లు పంపిణి



**-అభిమానాన్ని చాటుకున్న ఓ నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్**


**వేములవాడ జూన్ 28 (మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ ఈరోజు కరీంనగర్ జడ్పీ చెర్మన్ కనుమల్ల విజయ-గణపతి పెళ్లిరోజు సందర్భంగా వారి మీద ప్రేమ అభిమానంతో వారి పేరు మీద అర్చన చేపించి తద నంతరం వేములవాడ రాజన్న దేవస్థాన ఆవరణలో అరటి పండ్లు పంపిణి చెసి తన అభిమానాన్ని చాటుకున్నాడుఓదెల నరేష్ తల్లిదండ్రులు వృద్ధులు అయినా అక్క మీద ప్రేమ అభిమానంతో ఈ రోజు అరటి పండ్లు పంపిణీ చేసారు .వికలాంగుడు ఓదెల నరేష్ డిగ్రీ,ఐటిఐ చదువుకున్నాడు. ఇంతవరకు ఉద్యోగం రాలేదు 2011నుండి పోటీ పరీక్షలు రాసిన విజయం దక్కలేదు అని బాధ పడుతున్నాడు.జడ్పీ చెర్మన్ విజయ-గణపతి పెళ్లిరోజు సందర్భంగా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో రానున్న రోజుల్లో విజయక్క మంచి పదవిలో ఉండాలని ఆ వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న వికలాంగుడు ఓదెల నరేష్.

## అనర్హులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..

**-అర్హులకు మొండి చెయ్యి...**

**జమ్మికుంట, జూన్ 28( మన వార్త ప్రతినిధి):** జర్నలిస్టు కానీ అనర్హులకు తన అనుచరులకు జర్నలిస్టుల పేరుతో ఇల్లు ఇళ్ల స్థలాలు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ హోదాలో వున్నప్పుడు కేటాయించారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరికెళ్ల భానుచందర్ అన్నారు. శుక్రవారం రోజున టి డబ్ల్యు జే ఎఫ్ జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నియోజవర్గ కమిటీ సమావేశం నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల.యోహాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరికెళ్ల భానుచందర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, రైల్వే పాసులు పునఃప్రారంభం సౌకర్యం వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని అన్నారు. స్థానికంగా హుజురాబాద్ నియోజకవర్గం లో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎమ్మెల్యే ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా మోసం చేశారని దీనిపైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ విచారణ చేపట్టి అర్హులైన వారికి ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు. సౌడమల్ల యోహాన్ ప్రధాన కార్యదర్శి అయిత రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు ఏబూషి సంపత్, సహయ కార్యదర్శి ఖాజా ఖాన్, సంతోష్ ,రంజిత్, శ్రీరాములు, రవి,రాజు,

## ముఖ్యమంత్రి మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని పీ.సీ.సీ.పదవి వచ్చే విధంగా కృషి చెయ్యాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 28 (మన వార్త ప్రతినిధి ఫాల్గుణ)** కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మేదర్ బస్తీలో జరిగిన మాదిగల ముఖ్యనాయకులు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాలుగొన్న మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు. జోగారావు,మాట్లాడుతూ ఎం.పి.స్థానాలను కోల్పోయిన మాదిగలకు జనాభా దామాషా ప్రాకారం మాదిగలకు 12% రిజర్వేషన్ ప్రకారం నామినేటెడ్ పదవులతో పాటు పి.సి.సి.పదవి ఇచ్చి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని గుర్తు చేసినారు. డా.పిడమర్తి.రవికి క్యాబినెట్ హోదాతో కూడిన నామినేటెడ్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు.ఈ సమావేశంలో బీరియా.భీమ్ రాజ్,సతీష్,కుమార్,మనోహర్,రవి కుమార్,తిరుపతి, వెంకన్న,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబరచాలి




**పటాన్ చెరువు, జూన్ 28(మన వార్త ప్రతినిధి డి.రాము):** రామచంద్రపురం పట్టణంలోని స్థానిక సెంట్ ఆర్నాల్డ్ హై స్కూల్ నందు ఏర్పాటుచేసిన ఇన్వెస్ట్ ఇయర్ శిరోమణి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి డి ఎల్ కంపెనీ విధులు నిర్వహిస్తున్న డిప్లమా ఇంజనీర్ కే శాలిని ముఖ్యఅతిథిగా హాజరై విద్యానిధి విద్యార్థులు ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేడుకలను పాఠశాలలో పూర్వ విద్యార్థిని విద్యార్థుల కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమని అన్ని రంగాల్లో తమ ప్రావీణ్యం సంపాదించాలని విద్యార్థులు ఇంజనీర్లు డాక్టర్లు చదవడం ఎంతో ముఖ్యము అదేవిధంగా అన్ని రంగాల్లో మీ ప్రావీణ్యాన్ని సంపాదించు ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ ఫోస్ట్ ఇన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శైలజ, పి ఈ టి రాజపాల్, ఎన్సిసి శ్రీ సామిల్ తోపాటు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులు ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభాస్ హీరోనా విలనా...?




కొన్ని రోజుల నుంచి ఇండియన్ సోషల్ మీడియాను 'కల్కి 2898 ఏడీ' ఫీవర్ చుట్టేసింది. ఇక నిన్న అర్ధరాత్రి నుంచి అయితే వేరే ఏ టాపిక్ కనిపించడం లేదు సోషల్ మీడియాలో.'బాహుబలి' తర్వాత ఈ స్థాయిలో హైప్ తెచ్చుకుని, ఇంతగా చర్చనీయాంశం అయిన సినిమా మరొకటి లేదు అంటే అతిశయోక్తి కాదు. ఎటు చూసినా కల్కి సినిమా చర్చలే కనిపిస్తున్నాయి సోషల్ మీడియా అంతటా. 'బాహుబలి' తర్వాత బాక్సాఫీస్ రిజల్ట్ పరంగా 'సలార్' మాత్రమే ప్రభాస్ ఫ్యాన్స్‌కు ఆనందాన్నివ్వగా.. ఇప్పుడు 'కల్కి' సైతం వారికి సంతృప్తినిచ్చేలాగే కనిపిస్తోంది. భారీ ఓపెనింగ్స్‌తో మొదలైన ఈ చిత్రం.. వీకెండ్ అంతా వసూళ్ల మోత మోగించేలాగే ఉంది. కొంచెం మిక్స్ టాక్ ఉన్నప్పటికీ.. తర్వాత కూడా సినిమా బలంగానే నిలబడుతుంది అనిపిస్తోంది.సినిమా ఎలా ఉందనే విషయంలో కొంత డిజప్పాయింట్ కనిపిస్తున్నప్పటికీ ఓవరాల్‌గా ఇది మస్ట్ వాచ్ మూవీ అనే చాలామంది అంటున్నారు. సినిమాలో పాత్రల విషయానికి వస్తే.. ప్రభాస్ అసలు హీరోనా విలనా అనే అభిప్రాయాన్ని అభిమానులు వ్యక్తం చేస్తుండడం గమనార్హం. తన పాత్ర నెగెటివ్ షేడ్స్‌తో సాగుతుందని.. సరదాగా ఉంటుందని ప్రభాస్ ముందే చెప్పేశాడు. సినిమా చూస్తే కొంచెం నెగెటివ్ షేడ్స్ ఉండడం కాదు, మొత్తం నెగెటివ్‌గానే కనిపించింది. 'కల్కి' కథను సగంలో ఆపగా.. ఈ సగంలో అమితాబ్ బచ్చన్ పాత్రే హీరోలా కనిపించింది. ఆయన మంచి వైపు నిలబడి కల్కి రక్షణ కోసం పోరాడితే.. ప్రభాస్ సినిమా అంతా చెడు వైపు నిలబడి అమితాబ్ ప్రయత్నానికి అడ్డు తగులుతూ ఉంటాడు. హీరో ముందు చెడ్డవాడిగా ఉండి ఏదో ఒక దశలో పరివర్తన చెంది అంతిమంగా మంచి కోసం పోరాడే సినిమాలు చాలా చూశాం. ఐతే 'కల్కి' కథ మధ్యలో ఉండగా ఇప్పటి వరకు అయితే ప్రభాస్‌లో అలాంటి పరివర్తన ఏదీ కనిపించదు. సినిమా చివర్లో అతడిని వేరే అవతారం పూని కొన్ని నిమిషాలు దుష్ట సంహారం చేస్తాడు. కానీ ఒరిజినల్‌గా ఆ పాత్రలో ఇంకా మార్పు రానట్లే. సెకండ్ పార్ట్‌లో పాత్ర పరివర్తన చెంది హీరోగా రూపాంతరం చెందడం చూస్తాం అనుకోవచ్చు.

## ఆస్తి కోసం అత్త మామ వేధింపులు..



**ఇల్లందకుంట జూన్ 28 ( మన వార్త ప్రతినిధి దేవేందర్ )** ఇల్లందకుంట మండలం లోని గడ్డివాని పల్లె గ్రామానికి చెందిన గడ్డి జ్యోతి శ్రీనివాస్ దంపతులు తమ అత్త మామ కుటుంబ సభ్యులు ఆస్తికోసం వేధింపులకు గురి చేస్తున్నారని జ్యోతి విలేకరులకు తెలిపారు.వివరాల్లోకి వెళితే గడ్డివాని పెల్లి గ్రామానికి చెందిన గడ్డి రాములకు ఇద్దరు మగసంతానం ఒకరు ఆడబిడ్డ పెద్ద కుమారుడైన గడ్డి జ్యోతి శ్రీనివాస్ దంపతులకు ఒక కుమారుడు కూతురు ఉన్నారు. గడ్డి జ్యోతి శ్రీనివాస్ కుమారుడు గత 16 నెలల కిందట ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో చనిపోయాడు అదే బాధలో కుటుంబ సభ్యులు ఉండగా క్రితం కుమార్ అయినాకుమారుడు గడ్డి సూర్య గత సంవత్సరం విద్యుత్ షాక్ తో చనిపోయాడు. కుమారుడు చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఆ కుటుంబం ఉంటే బాధనుండి తేరుకోక ముందే అత్త మామ కుటుంబ సభ్యులు నీకు కుమారుడే లేడు ఆస్తి ఎందుకని అనేక రకాలుగా గురి చేస్తున్నారని తెలిపారు. అప్పటినుండి గడ్డి జ్యోతి కుమారుడు చనిపోయిన పుట్టడు దుఃఖంలో ఉండగా, ఇదే అదునుగా భావించిన జ్యోతి అత్తమామ, కుటుంబ సభ్యులు ఆస్తికోసం తమను తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నట్టు మీడియాకు తెలిపింది. తన అత్త మామకు భత్యం కింద ఉమ్మడి ఆస్తిలో నుండి రెండు ఎకరాల భూమి గతంలోనే కేటాయించామని, తన పోషణ కోసం నెలకు రెండు వేల బత్యం ఇస్తామని చెప్పినప్పటికీ కూడా తనను తీవ్రంగా వేధిస్తున్నారని తమ గోడును వెల్లబుచ్చుకున్నారు.


## సింగరేణిలో ఇంటర్నల్ అభ్యర్థులకు విడుదల చేసిన ఇ.పి.ఆపరేటర్



**-ట్రైనీ ( కేటగిరీ-5) పోస్టులను 60 నుండి 100 పెంపు**


**మంచిర్యాల్ జూన్ 28 (మన వార్తా ప్రతినిధి)** సింగరేణి సంస్థ లో మణుగూరు ఏరియా లో ఖాళీగా ఉన్న ఈపి ఆపరేటర్ ట్రైనీ ( కేటగిరీ-5) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు విడుదల చేసిన నోటిఫికేషన్ లో ఉన్న 60 పోస్టులను 100 కు పెంచామని జీఎం(సెక్యూరిటీ) / జీఎం (పర్సనల్) వెల్ఫేర్ %ు% ఆర్సి (ఎఫ్ఏసి) బి.ఆర్. దీక్షితులు గారు పత్రికా ప్రకటనలో భాగముగా తెలియజేశారు. ఈ సంధర్భముగా జీఎం(సెక్యూరిటీ) / జీఎం (పర్సనల్) వెల్ఫేర్ %ు% ఆర్సి (ఎఫ్ఏసి) బి.ఆర్. దీక్షితులు గారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో మణుగూరు ఏరియా లో పని చేయటానికి ఖాళీగా వున్న ఇ.పి. ఆపరేటర్ ట్రైనీ( కేటగిరీ-5) ఉద్యోగాలను 60 పోస్టుల నుండి 100 పోస్టులకు పెంచామని, ఇప్పటికే ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 18.06.2024 నుండి 21.06.2024 వరకు డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ నిర్వహించామని తెలిపారు. ఈ డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ లో ఉత్తీర్ణులైన మొత్తం 828 అభ్యర్థులకు ది. 30.06.2024 నాడు సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ %ు% పి.జి. కళాశాల, కొత్తగూడెం నందు వ్రాత పరీక్ష నిర్వహించబడునని, ఈ వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి అసెస్మెంట్ మార్కులు మరియు డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ పరీక్ష మార్కులు కలిపి, అభ్యర్థుల ఫైనల్ మార్కుల జాబితా అదే రోజు హెడ్ ఆఫీసు నోటీస్ బోర్డు నందు ఉంచుతామని తెలిపారు. అట్టి ఉత్తీర్ణులైన అభ్యర్థుల మెరిట్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు స్థానిక అభ్యర్థులకు కేటాయించిన రిజర్వేషన్ అనుసరించి 100 ఇ.పి. ఆపరేటర్ ట్రైనీ ( కేటగిరీ-5) పోస్టుల ఖాళీలు భర్తీ చేయబడునని, ఈ ఎంపిక ప్రక్రియలన్నీ పూర్తిగా కంప్యూటర్ ద్వారా, మానవ ప్రమేయం ఏ మాత్రము లేకుండా, నిష్పక్షపాతంగానూ, చట్టబద్ధంగాను తగిన భద్రతా మరియు విజిలెన్స్ ఏర్పాట్ల మధ్య పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకోబడినవి అని, కావున అభ్యర్థులకు తెలియజేయునది ఏమనగా మధ్య దళారుల మాటలను నమ్మి మోసపోవద్దని తెలియజేయడమైనది. కొద్దిమంది ఉద్దేశ్యపూర్వకముగా సృష్టించే పుకార్లను నమ్మి అభ్యర్థులు అనవసరమైన అనుమానాలకు ఆందోళనలకు గురికావద్దని తెలియజేస్తున్నాము. ఎంపిక మొత్తము పూర్తిగా మెరిట్ ఆధారముగా నిర్వహించబడును. ఈ ప్రక్రియలో ఎవరైనా దళారులు అభ్యర్థులను మోసం చేస్తుంటే వాటి ఆధారములతో కూడిన సమాచారము ఏదైనా లభించినచో, కంపెనీ ఉన్నతాధికారులకు గాని, విజిలెన్స్ అధికారులకు గాని తెలియజేసిన యెడల వెంటనే తగు చర్యలు తీసుకొనబడునని తెలిపారు.

## జార్జియా సంచలనం



**మన వార్త** యూరో కప్‌లో పోర్చుగల్‌కు చెక్ బెర్లిన్(జర్మనీ): యూరోపియన్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్(యూరో)లో పెను సంచలనం నమోదైంది. ఈ మెగా టోర్నీలో పోర్చుగల్ జట్టుకు జార్జియా షాక్ ఇచ్చింది. గురువారం ఉత్కంఠ రేపిన గ్రూప్ దశ మ్యాచ్‌లో 74వ ర్యాంకర్ జార్జియా 2-0 గోల్స్ తేడాతో 6వ ర్యాంక్ పోర్చుగల్‌ను చిత్తుచేసింది. రొనాల్డో ఈ మ్యాచ్‌లో ఒక్క గోల్ కూడా కొట్టకపోవడం గమనార్హం. పోర్చుగల్‌పై అనూహ్య విజయానికి రొనాల్డో సలహానే కారణమని జార్జియా ఆటగాడు కివిచ క్వరత్సెలియ తెలిపాడు. 'మ్యాచ్ ఆరంభానికి ముందు మేము రొనాల్డోతో మాట్లాడాం. మేము విజయవంతం కావాలని ఆయన మాకు ఆల్ ది బెస్ట్ చెప్పాడు. దాంతో మేము అద్భుతం చేయగలమని నమ్మాం' అని కివిచ వెల్లడించాడు. ఆట ప్రారంభమైన రెండో నిమిషంలోనే కివిచ గోల్ కొట్టడంతో జార్జియా 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత 27వ నిమిషంలో రొనాల్డోకు రిఫరీ ఎల్లో కార్డు చూపించాడు. రెండో అర్థభాగం 57వ ని.లో పెనాల్టీని జార్జియా స్ట్రయికర్ జార్జెస్ గోల్ కొట్టాడు. దీంతో ఆ జట్టు 2-0తో మ్యాచ్‌ను గెలిపించాడు. ఈ గెలుపుతో జార్జియా జట్టు గ్రూప్-ఎఫ్ నుంచి మూడోస్థానంలో ప్రి క్వార్టర్స్‌కు చేరింది. జులై 1న జరిగే ప్రి క్వార్టర్స్‌లో జార్జియా జట్టు స్పెయిన్‌తో తలపడనుంది.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**చందుర్తి మండల్, జూన్ 28 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** చందుర్తి మండలం మూడపెల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్స కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు ఆలయ శాశ్వత చైర్మన్ జేపీ రావు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా వేద మంత్రాలు ఉత్సవాలతో కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఆలయ చైర్మన్ మాట్లాడుతూ .. శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయ బ్రహ్మోత్సవ కళ్యాణం మహా ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు ఈ కళ్యాణ కార్యక్రమానికి చందుర్తి మండలం తో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కల్యాణం తిలకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చిరుత దాడిలో లేగ దూడలు మృతి..



**వేములవాడ, జూన్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో లేగ దూడలపై చిరుతపులి దాడి చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో లచ్చిరెడ్డి అనే రైతుకు చెందిన రెండు లేగ దూడలు మృతి చెందినట్లు సమాచారం. చిరుత సంచారంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో కూడా పలుమార్లు చిరుతపులి పాడి పశువులపై దాడులు చేసిన విషయం తెలిసిందే. కాగా, ఫారెస్ట్ అధికారుల నుంచి ఇలాంటి సమాచారం లేదు.

## మామిడిపల్లి శ్రీరామచంద్ర స్వామి ఆలయమునకు టెండర్ ద్వారా 25,500 ఆదాయం...



**వేములవాడ, జూన్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న ఆలయ దత్తత దేవాలయమునట్టి మామిడిపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంనకు సంబంధించిన వ్యవసాయ భూమి 01-06. ( ఏసి జి టి ఎస్ ) గత రెండు సంవత్సరములకు 22 వేల ఆదాయం వచ్చిఉన్నది ప్రస్తుత రెండు సంవత్సరములకు టెండర్ దారులు శ్రీ కే రమేష్ మామిడిపల్లి వారు %=ం%.25,500 లకు కైవసం చేసుకొన్నారు.టెండర్ ల కార్యక్రమంలో ఏ ఈ ఓ బి . శ్రీనివాస్, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ,ఏసీ ఆఫీస్ సత్యనారాయణ ,నూగూరి నరేందర్ పాల్గొన్నారు.

## మరో అడుగు దూరంలో టీమిండియా?



**మన వార్త** వరల్డ్ క్రికెట్లో అగ్రశ్రేణి టీమ్స్ లో ఒకటిగా కొనసాగుతున్న టీమిండియా.. గత కొన్ని నెలల నుంచి ఐసీసీ టోర్నిలలో సత్తా చాటుతున్నప్పటికీ.. టైటిల్ పోరులో మాత్రం వెనకబడిపోతూనే ఉంది ఎందుకంటే ఇక అద్భుతంగా రాణిస్తూ టైటిల్ కు ఎంతో చేరువగా వెళుతున్న టీమిండియా..చివరి అడుగులో మాత్రం తడబడుతూ అభిమానులు అందరికీ కూడా నిరాశ మిగులుస్తుంది. దీంతో అప్పుడెప్పుడో 2011లో ధోని కెప్టెన్సీ లో గెలిచిన వరల్డ్ కప్ తప్ప ఇప్పటివరకు టీం ఇండియా ఒక్క ప్రపంచ కప్ టోర్నీ కూడా గెలవలేదు. అయితే ప్రస్తుతం వెస్టిండీస్ యుఎస్ వేదికగా జరుగుతున్న టి20 ప్రపంచ కప్ టోర్నీలో మాత్రం తప్పకుండా విజయం సాధించి సత్తా చాటాలని అనుకుంటుంది భారత జట్టు. ఈ క్రమంలోనే ఎట్టి పరిస్థితుల్లో టైటిల్ ను ముద్దాడాలి అనే పట్టుదలతో బరిలోకి దిగిన టీమిండియా అదే రీతిలో రాణిస్తుంది. ఏకంగా అంచనాలకు మించి ప్రదర్శన చేస్తూ అదరగొడుతుంది. ప్రత్యర్థులు అందరిని కూడా ఓడిస్తూ జైత్రయాత్ర కొనసాగిస్తుంది. గత ఏడాది జరిగినా వన్డే ప్రపంచ కప్ లో లాగానే ఈ ఏడాది జరుగుతున్న టి20 ప్రపంచ కప్ లో కూడా ఒక్క ఓటమి లేకుండా టీమిండియా ఫైనల్ వరకు దూసుకు వెళ్ళింది అని చెప్పాలి. ఇటీవల సెమీఫైనల్ లో ఇంగ్లాండ్ లాంటి పటిష్టమైన జట్టుతో జరిగిన మ్యాచ్లో కూడా ఘనవిజయాన్ని అందుకుని ఫైనల్లో అడుగు పెట్టింది. అయితే గత ఏడాది టోర్ని లలో రెండుసార్లు ఫైనల్స్ లో టీమిండియాని ఓడించిన ఆస్ట్రేలియాపై సూపర్ 8 లో ప్రతి కారం తీర్చుకొని.. ఆ జట్టును ఇంటికి పంపించడంలో సక్సెస్ అయింది. ఇటీవల సెమీఫైనల్ లో ఇక గతంలో ఓ సెమి ఫైనల్లో టీమ్ ఇండియాని ఓడించిన ఇంగ్లాండ్ జట్టుపై ప్రతీకారం తీర్చుకుంది. దాదాపు 10 ఏళ్ల తర్వాత టీమిండియా ఫైనల్ లో అడుగు పెట్టింది. ఇలా వరల్డ్ కప్ టైటిల్ గెలవడానికి ఒక్క అడుగు దూరంలో ఉంది. ఫైనల్ లో గెలిచి చరిత్ర సృష్టించాలని భావిస్తోంది టీమిండియా.